జి.కౌమరాజు సమర్పించు శ్రీలక్ష్మీనారాయణ ఎంటర్‌ప్రైజెస్ వారి

నా పేరే భగవాన్

దర్శకత్వం: యస్.డి.లాల్

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాతలు: కుదరవల్లి సీతారామస్వామి, సుమ్మళ్ల లక్ష్మణరావు



తారాగణం

శ్రీరామకృష్ణ	మంజుల
సత్యనారాయణ	గిరిజ
ప్రభాకరరెడ్డి	మాలిని
అల్లు రామలింగయ్య	ఛాయాదేవి
గిరిబాబు	గిరిజారాణి
త్యాగరాజు	అపర్ణ
కె.వి.చలం	హలం
చిట్టిబాబు	బేబిగౌరి
మాలి	బేబిహరిత
జి.యస్. రాజు	బేబి
అంజన్ కుమార్	సుజాత
జస్టిన్	
ప్రసాద్	

మాటలు — గొల్లపూడి

పాటలు — డా॥ సి. నారాయణరెడ్డి, ఆచార్య ఆత్రేయ

ప్లేబాక్ : సుశీల, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, ఎస్. జానకి

ప్రొడ్యూసర్స్

కుదరవల్లి సీతారామస్వామి, గుమ్మళ్ల కృష్ణారావు

సంగీతం : చక్రవర్తి

కథా సంగ్రహము :

ధర్మయ్య చిన్నకారు రైతు, మంచివాడు - ఒకనాడు అతని చెల్లెల్ని ఎవరో మానభంగం చేసి దారుణంగా చంపారు. ధర్మయ్య పగతో కోటినాగులుగా మారాడు. చెల్లెల్ని చంపిన వ్యక్తిని నిలువునా నరికాడు. కనకాలు, పోతరాజు అనే యిద్దరు అనుచరులు అతని ఆలోచనల్ని మరింత రెచ్చగొట్టి - అతన్ని బందిపోటును చేశారు.

పోలీసులు అతని కోసం వలలు పన్నాయి. పోతరాజు, కోటినాగులు మీద కక్షతో ఒక దోపిడీ జరుగుతుండగా కోటినాగులు భార్య పార్వతమ్మను, బలవంతం చేయబోయాడు. కొడుకు సూర్యం అడ్డు పడబోయాడు. ఈ లోగా నాగులు వచ్చి పోతరాజును చంపేశాడు. పోలీసులు వెంటరాగా నాగులు, భార్య బిడ్డతో పడవలో నదిదాట బోయాడు. ఇన్‌స్పెక్టర్ మారుతీరావు నాగులును కాల్చబోయి, అతని భార్యను కాల్చాడు. ఆమె బిడ్డతోపాటు నదిలో పడింది.

కోటినాగులు ఇనస్పెక్టరు మీద పగతో అతని కూతుర్ని బలవంతంగా తీసుకుపోయాడు. వారించబోయిన ఇనస్పెక్టరు భార్య అక్కడికక్కడే మరణించింది. మారుతీరావు పోలీసులతో వెంటపడినాడు. పసిపిల్ల చెయ్యిజారిపోయి సుందరమ్మ అనే నాట్యకత్తెకు దొరికింది.

రోజులు సంవత్సరాలు గడిచిపోయాయి. కోటినాగులు అవతారం మార్చి భగవాన్ అయాడు. మారుతీరావు ఇనస్పెక్టర్ జనరల్ అయాడు. అతని పొరుగునే సికందర్ మీర్జా అనే ధనవంతుడుగా చేరి, స్నేహం కలిపి, పోలీసుల మంత్రాంగాన్ని కనుగొంటున్నాడు భగవాన్.

ఏకాకిగా, ధైర్యసాహసాలున్న యువకునిగా పెరిగిన మూర్ఖం, ఒకరోజు "విజయ్" గా భగవాన్‌కు తటస్థపడ్డాడు. ఒకరి కొకరు తెలియక పోయినా తండ్రీ, కొడుకులు పరిచయమయ్యారు. విజయ్‌కి మారుతీరావు కూతురు మనసిచ్చింది. అదే వూరులోవున్న ఒక దుర్గదేవాలయంలో భగవాన్ భార్య తలదాచుకొంటుంది.


విధిచేతుల్లో పరాభవంపొంది - దూరమయిన

వీరంతా పరస్పరం ఎలా కలుసుకుంటారు ?

అభిమానం, ఆర్ద్రత, ఉత్కృష్ట, ఉత్సాహం

అన్నీ కలబోసిన అద్భుతమయిన కథనాన్ని,

వెండి తెర మీద చూడండి !



పాటలు

పాట 1

రచన : డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు : యస్. జానకి

మధుబాల: నిను మధుశాల రమ్మన్నది
ఈ మధుబాల తోడున్నది
ఒక మనసైన మాటున్నది
నా మదిలోన చోటున్నది

కళ్ళల్లో అల్లరి - ఒళ్ళంతా ఆవిరి
కవ్వించి కదిలించెనా
నులివెచ్చని చలిచలి రాతిరి నీదేనా
చెలి యిచ్చిన తొలి తొలి కౌగిలి నీకేనా
రాజా - రాజా - రాజా

ప్రియబాల: రాతిరి రాతిరి వస్తానంటివి
రానే రానైతివి
సెందురుడే - సూరీడాయె
యెన్నెలంత యెండై పోయె
రేయి రాయిలా కదలదాయె - మావా - మావా

నిను మధుశాల రమ్మన్నది
ఈ ప్రియబాల తోడున్నది
ఒక మనసైన మాటున్నది
నా మదిలోన చోటున్నది

జయమాల: పరువాలే పొంగుల కెరటాలై
రంగుల కిరణాలై మెరిసెరా

రుచులొలికే పెదిమల మధురిమ అందుకోరా
మురులొలికే వలపుల ఘుమఘుమలందు కోరా రారా-రారా

నిను మధుశాల రమ్మన్నది
ఈ జయమాల తోడున్నది
ఒక మనసైన మాటున్నది
నా మదిలోన చోటున్నది

పాట 2 రచన : డా॥ సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. సుశీల, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం

జయ్ : ఎంత బాగుంటుంది - పడుచు పిల్ల
కెంత బాగుంటుంది
పట్టుచీర కట్టుకుంటే ఆ
చీర పట్టుతప్పుతుంటే - సామిరంగా॥

గీత : ఎంత బాగుంటుంది పడుచుపిల్ల
కెంత బాగుంటుంది
పైటకొంగు జారుతుంటే - దాన్ని
పడుచువాడు పట్టుతుంటే - సామిరంగా॥

జయ్ : మసక మసక చీకటి పడితే
ఆ చీకటిలో చినుకులు పడితే

గీత : ఆ చీకటిలో ఎంత మైకమో
ఆ చినుకులలో ఎంతటి సుఖమో

జయ్ : చిక్కబడిన కౌగిలి చెబుతుందే ఓ చెలి
ఎరుపెక్కిన చెక్కిలి చెబుతుందే ఓ చెలి

గీత : తెల్లారి పోతుంటే - తీపి గుర్తు కొస్తుంటే
బరువెక్కిన కళ్లతో - మరుమల్లెలు చూస్తుంటే ॥ఎంత॥

విజయ్ : పిల్లగాలి జోలపాడితే
ఆ జోలలోన జ్వాల రేగితే

గీత : ఆ గాలిలో ఎంత మైకమో
ఆ జోలలో ఎంతటి సుఖమో

విజయ్ : తడి యారని పెదవులను - అడగాలి ఓ చెలీ
చెరిగిపోని చిన్నెలే - చెబుతాయి ఓ చెలీ

గీత : వయసు తెరగ విడుతుంటే-వలపు ఉలికి పడుతుంటే
ఒంటిలోని అణువణువూ। ఉయ్యాల లూగుతుంటే। ॥ఎంత॥

పాట 3 రచన : డా॥ సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. సుశీల

గీత : (పల్లవి) మన్నించు మా ప్రియా
మన్నించుమా
మరుమల్లె నల్లగావుంటే
చిరునవ్వు చేదుగా వుంటే
ఆ తప్పు నాది కాదంటే ॥మన్నిం॥

నా కంటి కులుకులలోన
నీ కలలు చెదురుతు వుంటే
నా కాలి చిందులలోన
నీ గుండె నలుగుతు వుంటే

సగము రేయి రగిలిపోయి
పగలుగా మారిపోతుంటే
ఆ తప్పు నాది కాదంటె ॥మన్నిం॥

అలనాటి బాసలన్నీ
సెలయేటి రాతలై తే
కుసుమించు ఆశలన్నీ
పసివాడి రాలి పోతే
పెదవి వణికీ మధువు తొణికీ
హృదయమే తూలి పోతుంటే
ఆ తప్పు నాది కాదంటే ॥మన్నిం॥

పాట 4 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఏబాలు : నిన్న నీవు నీవు కావు
చీకటిలో పూచిన వెలుగు
నేడు నేను నేను కాను
రేపటి పున్నమి నవ్వు

గీత : నిను చూచిన నిముషంలో
నీలి నీడలు తొలగినవి
నీ చెలిమి నీడను చేరే వరకు
నిలువ నీయక తరిమినవి

ఏబాలు : నీ కనుల లోన
ఏ కలలు కలవో
నే తెలుసు కున్నా
నీ అడుగులోన నా అడుగు మోపి
నడిచి పోవాలనుకున్నా
నీ కెవ్వరు లేరనకు – నేను తోడై వున్నవరకు

సీత : నిన్న లేదు రేపే మనదు
నీడ నేను నీ వెలుగునకు ||నిన్న||

విజయ్ : నా లోని నీవు
నేనైన నాడు
నీ నాలు లేవు
నీ మనసు మాట
నా బ్రతుకు మాట
ఏకమైతే ఎదురే లేదు ||నిన్న||

పాట 5 రచన : డా॥ సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. సుశీల, యస్.పి. బాలసుబ్రహ్మణ్యం

బేబి: సాకీ: పదువాల రెమ్మా! ముదిపాల గుమ్మా
పదువున్న యింటిలోని పగడాల బొమ్మా
ఒక మాట వింటావా ఈ పాట

వి. : మేడలో చేరిన చిలకమ్మ
వాడనే మరిచిందో యమ్మా

నవాబ్ : మేడలో వున్న చిలకమ్మ
మేడలో వుంటేనే ముద్దు
అక్కడే వుంది నీ హద్దు – ఎప్పుడూ దాటి పోవద్దు

బేబి : నిప్పునూ దాచాలనుకుంటే-గుప్పిట దాగుతుందా
ముంచుకొని వెల్లువ వస్తుంటే-కంచెతో ఆగుతుందా

సాకీ : చీకటికి వెల్ల వేస్తే వెలుతురుగా మారుతుందా
మదిని ఏ మాట దాగుందో_పెదవితో చూపమంటావా
ముసుగులో ఏమి జరిగిందో_అసలు ముడి
విప్ప మంటావా ||మేడలో||

నవాబ్ : నిప్పులే కొల్చి వేస్తున్నా-పట్టుకుంటాను నేను
వెల్లువే ముంచు కొస్తున్నా-తట్టుకుంటాను నేను

సాకీ : మదిలోని ఆ మాట పెదవి దాటిపోయిందా
ముద్దుగావున్న పెదవులకు-మొదటికే మోసం వస్తుంది
నిండుగావున్న నీ మేను-రెండుగా చీలిపోతుంది ॥మేఘలో॥

బేబి : తెల్లని పూలు పూస్తున్నా-ఉల్లి సిరిమల్లె ఔతుందా
ఎంతగా వన్నె ఒకటైనా-ఇత్తడి పుత్తడి ఔతుందా

సాకీ : ఉరిమిపడే ప్రతి మేఘం-కురిసేనా కురిసేనా
రంకెలకు తుళ్ళి పడిపోయే-జింకను నేననుకున్నావా
గాలికీ తూలిపడిపోయే-బేలను నేననుకున్నావా

నవాబ్ : సూటిగా చూసినానంటే-సూర్యుడే చల్ల బడతాడు
చేతులే సాచినానంటే-దేవుడే దిగి దిగి వస్తాడు

సాకీ : పిల్ల కాకికేం తెలుసు - ఉండేలు దెబ్బ
ఫెళ్లుమని చెంప సవరిస్తే - కళ్లలో కైపు దిగుతుంది
నెత్తిలోవున్న జేజెమ్మ - చిత్తుగా వీగిపోతుంది

బేబి : నాగునై వెంట పడతా

నవాబ్ : డేగనై నీ పని పడతా

బేబి : చల్లని పిడుగై వస్తా

నవాబ్ : పిడుగునే పిండి చేస్తా

బేబి : పొగరు చూపిస్తున్నావా

నవాబ్ : పగలు ఒలికిస్తున్నావా

బేబి : ముదిరెనా నీ వ్యవహారం

నవాబ్ : చూసుకో నా అవతారం

బేబి : అరె దీవానా సైతాన్

నవాబ్ : ఖబడ్దార్ - నేనే భగవాన్ - భగవాన్
ఓ భగవాన్ ॥మేఘలోవున్న॥

సాంకేతిక నిపుణులు

కథ	చలం
డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ	: దేవరాజ్ W.I.C.A.
ఎడిటర్	గోవిందస్వామి
అసోసియేట్ ఎడిటర్	యస్. నాగరాజు
డాన్సస్	సలీమ్
స్టంట్సు	మాధవన్
దుస్తులు	కామేశ్వరరావు, కణ్ణన్
మేకప్	టి. సాంబయ్య, రామదాస్
శిరోజాలంకరణ	రాము
సాంగ్స్ రికార్డింగ్ & రీరికార్డింగ్	పి. వి. కోటేశ్వరరావు
ప్రాసెసింగ్	జెమినీ కలర్ లాబరేటరీ
స్టూడియోస్	ఎ. వి. యమ్, వాహినీ, కర్పగం
కెమెరామెన్	[illegible] సాయిప్రసాద్, సుధాకరదాస్
ఆపరేటివ్ కెమెరామెన్	పి. విజయకుమార్
స్టిల్స్	పి. గంగాధరరావు
పబ్లిసిటీ డిజైన్స్	గంగాధర్
ప్రెస్ పబ్లిసిటీ	నవరంగ్
పబ్లిసిటీ రిలేషన్స్	శ్రీకృష్ణ
మౌల్డింగ్	గణేష్
సెట్ ప్రాపర్టీ సప్లయర్స్	నియోఫిల్మ్ క్రాఫ్ట్స్, సినీడెకార్
జూనియర్ ఆర్టిస్ట్స్ సప్లయర్స్	కె. పి. భద్రారావు
ప్రొడక్షన్ కంట్రోలర్	S.R.K. అయ్యంగార్
ప్రొడక్షన్ మేనేజర్	M. మహంధాత
ఔట్‌డోర్ యూనిట్	శారదా ఎంటర్‌ప్రైజెస్
అసోసియేట్ డైరెక్టర్	పరిపెల్లి చిట్టిబాబు
కో-డైరెక్టర్స్	టి. దయాసాగర్, క్రిష్ణకిషోర్ రెడ్డి
అసోసియేట్ ప్రొడ్యూసర్	కె. విశ్వేశ్వరరావు

శాంతి ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ-2

